# Goldmedal Electricals to set up ₹ 125-cr plant in Hyderabad.

## Coverage: : **Sakshi**

*Date : August 09th, 2019*

# హైదరాబాద్‌లో గోల్డ్‌మెడల్ ఎలక్ట్రికల్స్ ప్లాంటు

## రూ.125 కోట్ల వ్యయంతో ఫ్యాన్ల తయారీ

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ఎలక్ట్రికల్ గూడ్స్ తయారీ సంస్థ గోల్డ్‌మెడల్ ఫ్యాన్ల విభాగంలోకి ఎంట్రీ ఇస్తోంది. ఇందుకోసం హైదరాబాద్ వద్ద ప్లాంటును ఏర్పాటు చేయనుంది. ఈ ప్రతిపాదిత కేంద్రానికి వచ్చే మూడేళ్లలో రూ.125 కోట్లు వెచ్చిస్తామని గోల్డ్‌మెడల్ డైరెక్టర్ కిషన్ జైన్ తెలిపారు. డైరెక్టర్లు ప్రవీణ్ జైన్, బిషన్ జైన్‌తో కలిసి గురువారమిక్కడ ఆయన మీడియాతో మాట్లాడారు. 'పటాన్‌చెరు సమీపంలో కొత్త ప్లాంటు వచ్చే అవకాశం ఉంది. ఏడాదిలో నిర్మాణం పూర్తి చేస్తాం. ఏటా 12 లక్షల ఫ్యాన్ల తయారీ సామర్థ్యం ఉంటుంది. ఇప్పటికే సంస్థకు విజయవాడ, ముంబై, రాజస్థాన్‌లో ఫ్యాక్టరీలు ఉన్నాయి. స్విచ్‌లు, కేబుల్స్, ఎల్‌ఈడీ లైట్లు రూపొందిస్తున్నాం. హోమ్ ఆటోమేషన్ విభాగంలోనూ ఉన్నాం. 1,000కిపైగా ఉద్యోగులు ఉన్నారు. 2018–19లో రూ.1,400 కోట్ల టర్నోవర్ సాధించాం. ఏటా 40–50 శాతం వృద్ధి నమోదవుతోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.2,000 కోట్ల ఆదాయం ఆశిస్తున్నాం. ఎలక్ట్రికల్ గూడ్స్ పరిశ్రమలో గోల్డ్‌మెడల్‌కు 15–18 శాతం వాటా ఉంది' అని వివరించారు.



మీడియా సమావేశంలో ప్రవీణ్ జైన్, కిషన్ జైన్, బిషన్ జైన్ (ఎడమ నుంచి కుడికి)

సాక్షి
SAKSHI TELUGU DAILY
Fri, 09 August 2019
https://epaper.sakshi.com/c/42301172